
# జీవిత వలయం

— ఇందిరా రంగారావు



సుబ్బలక్ష్మి ట్రేలో కాఫీ ఉన్న ఫ్లాస్క్, టిఫిన్ ప్లేటు తెచ్చి డైనింగు టేబుల్ పైన పెట్టింది. నీళ్ల బాటిల్ గ్లాసు తేవటం మర్చిపోవటంతో మళ్లీ కిచెన్‌లోకి వెళ్లి అవి తెచ్చి కూర్చుంది. భర్త శ్యామారావు తయారయి వచ్చాడు. కుర్చీ కాస్త ముందుకు జరుపుకుని కూర్చున్నాడు. ఏదో ఆలోచిస్తూ, మెల్లిగా టిఫిన్ తినటం ప్రారంభించాడు. ఫ్లాస్క్‌లోంచి కప్పులోకి కాఫీ పోసి భర్త ముందు పెట్టింది. కాఫీ తాగటం పూర్తి చేశాడు. భార్య నిశ్శబ్దంగా ఉండటం గమనించాడు. ఎదురుగా సుబ్బలక్ష్మి కూర్చున్నదన్న విషయం మరిచాడు శ్యామారావు. రోజు ఇద్దరూ కల్సి కబుర్లు చెప్తుకుంటూ టిఫిన్ తినేవారు. అయితే ఈ రోజు "నీవు టిఫిన్ తినలేదేమి?" అని భర్త అడగనూ లేదూ ఆమెకీ తినాలనీ అనిపించలేదు. శ్యామారావు మదిలో గతం మెదిలింది.

ఎన్నో ఏళ్ల సర్వీసు తర్వాత నేడు రిటైరు అవుతున్నారు. ఈ ఊరు, ఇక్కడి మనుషులు ఈ పరిసరాలు వదిలి వెళ్లాలన్న తలంపు మరింత బాధను కలిగిస్తోంది.

జీవితం ఎలా మొదలయ్యింది తల్చుకుంటే ఆశ్చర్యంగా ఉంటుంది. అనాధ ఆశ్రమంలో పెరిగాడు. అన్ని కష్టాలను ఓర్పుతో భరించి అందరి మన్ననలను పొందాడు. ఎవరో దయామయుడు ఇచ్చిన స్కాలరు షిప్పుతో చదువు కొనసాగించాడు. మరి కొందరి దాన ధర్మాల భిక్షతో కాలేజి, హాస్టల్ ఫీజులు కట్టగలిగాడు.

ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. తన కోరిక మేరకు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరయ్యాడు. కాన్వొకేషన్‌కి తన వారైన అనాధ ఆశ్రమం వారే కొందరు ముఖ్యులు వచ్చి ఫంక్షన్‌కి హాజరయ్యారు. వారందరి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

కాన్వొకేషన్ ఫంక్షన్ అయిన తరువాత ఎందరో వచ్చి అభినందించారు. ఆశ్రమంవారు శ్యామారావు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అక్కడే పెరిగిన ఓ అమ్మాయితో పెళ్లి జరిపించారు. ఆమె జీవితంలో అడుగుపెట్టిన వేళావిశేషం, వెంటనే మహారాష్ట్రలోని ఒక ఇండస్ట్రీలో ఉద్యోగం రావటం వెంటనే వెళ్లి జాయిన్ అవటమూ జరిగింది.

కంపెనీ అభివృద్ధికి ఎంతగానో పాటుపడి పేరు ప్రతిష్టలు గడించాడు శ్యామారావు. జి.ఎమ్ స్థాయికి ఎదిగినా కంపెనీ కార్మికుల సాధకబాధకాలను అడిగి తెలుసుకునేవారు. ఇక వైవాహిక జీవితం విషయానికొస్తే వారి ప్రేమ కానుకైన కొడుకు ప్రసాద్‌ను కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివించారు.

హైదరాబాద్‌లో ఓ మంచి పేరుగల సంస్థలో పని చేస్తున్నాడు. ప్రసాద్‌కు మంచి సంబంధం చూసి పెళ్లి జరిపించారు. హైదరాబాద్ నుంచి పండగలకు సెలవు తీసుకుని ప్రసాద్ కోడలు పల్లవి, మనవడు, మనవరాలు అత్తమామల దగ్గర గడిపి వెళ్లేవారు. అయితే శ్యామారావు బరువు బాధ్యతల వల్ల కుటుంబ సభ్యులతో ఇంట్లో ఎక్కువ కాలం గడపలేకపోయేవారు. ఇప్పుడు సర్వీసు నుంచి రిటైర్ అయ్యాక శేష జీవితమంతా కొడుకు నీడన విశ్రాంతి తీసుకుంటూ మనుమలతో హాయిగా కాలక్షేపం చేయవచ్చని ఆశించారు.

రోజూ ప్రొద్దున తొమ్మిది గంటలకు డ్రైవర్ విలాస్ ఎయిర్ కండిషన్డ్ ఎస్టీమ్ కారు తెచ్చి పోర్టికోలో పార్కు చేసి, జి.ఎమ్ వచ్చేదాకా కారుని తళతళ మెరిసేలా తుడిచేవాడు. శ్యామారావు రాగానే గౌరవంతో "గుడ్ మార్నింగ్ సార్" అని విష్ చేసేవాడు. ఆయన ఫ్యాక్టరీలోని అన్ని డిపార్టుమెంట్స్‌ని తనిఖీ చేశాక ఆఫీసులో దింపేవాడు. ఆరోజు శ్యామారావు రిటైర్ అవుతున్నందున విలాస్ ముఖం చిన్నబోయింది. ప్రతిరోజూ లాగానే శ్యామారావు ఆఫీసులోకి అడుగుపెట్టగానే ఆఫీసు స్టాఫ్ అంతా గౌరవంతో విష్ చేశారు. ఆయన ప్రతి నమస్కారం చేసి తన ఎ.సి రూమ్‌లోకి వెళ్లి కుర్చీలో కూర్చున్నారు. ఇన్నాళ్లూ అలసట అనేది తెలియకుండా పని చేశాడు. ఎందుకో ఈ రోజు చాలా అలసటగా అనిపించి కళ్లు మూసుకున్నారు. ఇంతలో తలుపు తట్టిన శబ్దం విని 'లోనికి రావచ్చు'అన్నాడు. పి.ఏ జోషి లోనికి వచ్చాడు. ఇన్నేళ్లు తనకు తోడుగా ఉండి అన్ని పనులకు సహకరించేవాడు. తన రైట్ హ్యాండ్ అనిపించుకున్నాడు. శ్యామారావు జోషి సెలవు పెట్టిన నాడు చాలా ఇబ్బందికి గురయ్యేవాడు. "సార్! మీరు మన కాన్ఫరెన్స్ హాలుకి రావాలి. అక్కడ మన ఆఫీస్ సిబ్బందితోపాటు కొత్త జి.ఎమ్ జగదీష్‌చంద్రగారు కూడా ఎదురుచూస్తున్నారు" అని చెప్పాడు. పి.ఏ కోషితో హాలులోకి అడుగుపెట్టారు శ్యామారావుగారు.అక్కడ తనకని ప్రత్యేకించి ఏర్పాటు చేసిన కుర్చీలో ఆసీనులయ్యారు. కొత్త జి.ఎమ్ విష్ చేసి మరో కుర్చీలో కూర్చున్నారు.

ఒక్కొక్క డిపార్టుమెంట్ హెడ్ వచ్చి శ్యామారావు గురించిన వివరాలు, విశేషాలు, ముఖ్య సంఘటనలు వివరిస్తూ కంపెనీ అభివృద్ధికి ఎలా పాటుపడ్డారో చెప్పారు. కొత్త జి.ఎమ్ జగదీష్‌చంద్ర గులాబీలు, లిల్లీలతో కూడిన పెద్ద పూలమాలను శ్యామారావు మెడలో వేశారు. జరీ శాలువతో సత్కరించి, భగవద్గీత, గీతోపదేశం కృష్ణార్జుల వెండి విగ్రహాలను మొమెంటోగా ఇచ్చారు. కరతాళ ధ్వనులతో హాలు మారుమోగింది. తర్వాత జగదీష్‌చంద్ర మాట్లాడుతూ శ్యామారావు గురించి ఇన్నాళ్లూ వినటమేగాని ఈనాడు వార్ని కలుసుకునే భాగ్యం కలిందన్నారు. కంపెనీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

తదనంతరం శ్యామారావు ప్రసంగిస్తూ "రిటైర్‌మెంట్ అనేది స్వాభావికమైన విషయమని ఏ ప్రొఫెషన్‌లోనైనా ఈ దశ సహజమని దానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. 60 ఏళ్లలకు రిటైర్‌మెంట్ అనే పరిధిని పెట్టి ఉండకపోతే మనిషి జీవితాంతం ఓపిక లేకపోయినా పని చేయాల్సి వచ్చేదన్నారు. అంతేకాక యువతరానికి అవకాశాలు మృగ్యమవుతాయన్నారు.

కొత్త ప్రయోగాలకు, కొత్త ప్రయత్నాలకు అవకాశం ఉండదని అన్నారు.

"old order changeth yielding place for the new" అనే సామెతను ఉదహరించారు. అలాగే రాజకీయ నాయకులకు గూడ రిటైర్‌మెంట్ అనే పరిధిని ప్రవేశపెట్టి ఉంటే మన దేశం ఎంతో అభివృద్ధిని సాధించేదన్నారు. కంపెనీ అభివృద్ధికి తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపి సెలవు తీసుకున్నారు. స్టాఫ్ ఇచ్చిన కానుకలన్నింటిని డ్రైవర్ కారులో పెట్టాడు. శ్యామారావును కారులో తీసుకుని వచ్చి ఇంటి దగ్గర దింపాడు. లాన్‌లో కూర్చున్న సుబ్బలక్ష్మి లేచి వచ్చి " విలాస్ ఒక్క నిముషం ఉండు" అంటూ లోపలికి వెళ్లి ఒక ట్రే తెచ్చి అతనికిచ్చింది. అందులో వెండి వినాయకుడి విగ్రహం, అతని భార్యా పిల్లలకు బట్టలు, పళ్లు, స్వీట్స్ ఉన్నాయి. విలాస్ కంట తడిపెట్టుకుని ఏమీ మాట్లాడలేకపోయాడు. మాకు ఇంతకాలం మా మనిషిగా మసలుకున్నావు. కొత్త జి.ఎమ్‌గారు కూడా మంచివారు. వారితో జాగ్రత్తగా మసులుకో" అని చెప్పి ఇంట్లోకి వెళ్లిపోయింది.

మధ్యాహ్నం పి.ఏ జోషి ఫోన్ చేసి "సాయంత్రం నాలుగు గంటలకు కార్మికులు, యూనియన్ లీడరు మిమ్మల్ని స్పోర్ట్స్ స్టేడియం దగ్గరకు రమ్మన్నారని" చెప్పాడు సన్మాన విషయమై.

అనుకున్న ప్రకారం పిఏ జోషితో స్టేడియంకి చేరారు శ్యామారావుగారు. యూనియన్ లీడరు గైక్‌వార్డ్ స్టేజిమీదకు జి.ఎమ్‌ను సాదరంగా పిల్చుకుని వెళ్లాడు. కార్మికులంతా గౌరవంగా నుంచుని విష్ చేశారు. యూనియన్ లీడరు గైక్‌వార్డ్ ప్రసంగించాడు.

ఆటుతర్వాత పలువురు కార్మికులు ప్రసంగించారు. గైక్‌వార్డ్ చందనం పూలమాలను శ్యామారావు మెడలో వేసి వెండి గణపతి విగ్రహం ఇచ్చి సత్కరించారు. శ్యామారావు మాట్లాడుతూ "కంపెనీ అభివృద్ధిలోకి వచ్చిందంటే కార్మికుల సహకారం ముఖ్యకారణం. మీ అందరితో కల్సి పనిచే



# రామానాయుడు రాజీపడరు!

స్టార్ ప్రొడ్యూసర్ డాక్టర్ డి. రామానాయుడి విజయ రహస్యం ఏమిటంటే ఆయన తనకు సంబంధించిన అన్ని పనులలో మమేకమవ్వడమే. కథల ఎంపికలో ఆయన తీరే వేరు. 'నేను ఓ కథ పూర్తిగా వింటా!, నాకు కొత్తదనం కన్పిస్తే ఆ కథని తిరిగి చెబుతా! చిత్ర కథకు సంబంధించి నాకు కొన్ని లెక్కలున్నాయి, కథలో హ్యూమర్, సెంటిమెంట్, ఎమోషన్, యాక్షన్ వుండాలి, ఇవి సమపాళ్లలో వున్నాయో లేవో చూస్తాను, కథలో పాయింటు బాగుంటే దాన్ని డెవలప్ చేస్తాను, అన్ని వర్గాల వారిని సంతృప్తి పరిచేలా సబ్జెక్టు విషయంలో శ్రద్ధ తీసుకుంటాను' అన్నారాయన. రామానాయుడు-రాజీపడరు.

* "మీరు బ్రహ్మచారులా?" సతీష్‌ని అడిగాడు రామం.
"అవునని అనవసరంగా మీతో నేను అబద్ధమెందుకు ఆడాలి?... నాకు పెళ్ళికాలేదు." అన్నాడు సతీష్.

యటం నాకు చాలా ప్రోత్సాహకరంగా ఉండేది. కొన్ని సంస్థలలో యూనియన్‌ను వ్యతిరేక భావంతో చూస్తారు. కాని మన సంస్థలో నేను ఎప్పుడూ ప్రధానమైన అంశంగా భావించాను. తరచూ ఎన్నో సమస్యలను కార్మికులతో ప్రస్తావించి నిర్ణయాలు తీసుకోగలిగాను. కొన్ని విషయాల్లో కొందరికి వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వచ్చేది. అది కంపెనీ నియమాలను అనుసరించి నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చేది అన్నారు. మన కంపెనీకి కొత్తగా వచ్చిన జి.ఎమ్ జగదీష్‌చంద్ర చాల అనుభవశాలి కావటం మన అందరి అదృష్టంగా భావిస్తున్నాను. మీరందరూ వారితో సహకరించి మన సంస్థ అభ్యుదయానికి తోడ్పడండి. ఇన్నేళ్ల సర్వీసులో మీ అందరితోనూ మీ అందరి అనుబంధంతోనూ గడిపిన అనుభూతులను ఎన్నటికీ మరువలేను" అంటూ ప్రసంగం ముగించారు.

కంపెనీవారు పేకర్స్‌ను పిలిచి శ్యామారావుగారి ఇంటి సామానునంతా పేక్ చేయించి హైదరాబాద్‌కు పంపేశారు. తెల్లవారే సరికి బొంబాయి చేరి ఫస్ట్‌ఫ్లయిట్‌లో హైదరాబాద్ చేరుకున్నారు శ్యామారావు దంపతులు. ఎయిర్‌పోర్టులో రిసీవ్ చేసుకోవడానికి ప్రసాద్, పల్లవి. పృధ్వి, పూజ వచ్చారు. సంతోషంతో అందర్నీ పలకరించి పిల్లల్ని దగ్గరకు తీసుకున్నారు. వారి ఆనందానికి అవధులు 'లేకపోయింది. ఎయిర్‌కండిషన్డ్ కారులో పెద్ద బంగాళ ముందు వచ్చి ఆగారు. పనివాడు వచ్చి సామాను అంతా ఇంట్లో పెట్టాడు.

పలకరింపులు పరామర్శలు అయ్యాయి. పల్లవి వేడి వేడి కాఫీ అందరికీ తెచ్చి ఇచ్చింది. "నాన్నగారూ!ఇన్నాళ్లకు మీ రిద్దరికి మా దగ్గరకు రావటానికి వీలు కుదిరింది. చాలా సంతోషంగా ఉంది" అంటూ శ్యామారావు, సుబ్బలక్ష్మిలకు ఏర్పాటు చేసిన గదిలోకి అడుగుపెట్టాడు. విశాలమైన గది అన్ని హంగులతో 'ఎంతో బాగుంది. ఎదురుగా బాల్కనీ తలుపు తెరిస్తే లాన్ కనబడుతోంది. 'కొడుకు పొజిషన్, ఇల్లు అన్ని బాగున్నాయి అని ఎంతో మురిసిపోయారు. "నాన్నగారూ మీ బెస్ట్ పార్ట్ ఆఫ్ ది లైఫ్ కష్టపడటంతోనే గడిపేశారు. ఇక మీదట మనుషులతో హాయిగా కాలక్షేపం చేయండి. లైబ్రరీ అన్నీ వున్నాయి. ఈ ఊర్లో గుళ్ళూ గోపురాలకు' కొదవ లేదు. మీకంత విసుగనిపించదనుకుంటాను. ఆఫీసులో అర్జంట్ మీటింగ్ ఉంది. మళ్లీ కలుస్తాను" అంటూ వెళ్లిపోయాడు కొడుకు ప్రసాద్.

పూజలు, లైబ్రరీ బుక్స్, కొత్త పరిచయాల్లు, ఇల్లు, మనుమలతో కాలం త్వరితగా గడిచిపోతోంది. శ్యామారావు, సుబ్బలక్ష్మిలకు.

ఒకరోజు ప్రసాద్, పల్లవి ఆఫీసు నుంచి పెందలాడే వచ్చారు. "నాన్నగారూ మీతో పర్సనల్‌గా మాట్లాడాలి. లాన్‌లో కూర్చుని కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం" అన్నాడు ప్రసాద్. తల్లి కూడా వచ్చి కూర్చుంది. 'ఏమై ఉంటుందో అనే ఆందోళనతో.

మా కంపెనీ వాళ్లు నాకు ప్రమోషన్ ఇచ్చి లండన్ పంపుతున్నారు. మేము వెళ్లి స్థిరపడ్డాక మీ ఇద్దర్నీ పిల్చుకోవడానికి వీలవుతుంది. కొంత వ్యవధి కావచ్చు. మీరు ఆలోచించి మీ అభిప్రాయాన్ని తెలియజేయండి" అని తల్లి ముఖం కేసి చూసాడుఆమె 'ఏమంటుందో అని. ఆమె ముఖం కళావిహీనం కావటం ప్రసాద్ గమనించాడు.

ఒకనాడు శ్యామారావు తన భవిష్యత్తును వెతుక్కుంటూ " తల్లి-తండ్రి అయిన అనాధ ఆశ్రమాన్ని వదిలి రాలేదా" అని తనంతట తాను తల్చుకున్నాడు. అలాగే తన కొడుకు ప్రసాద్ తన భవిష్యత్తు కోసం తాపత్రయపడటంలో తప్పనిపించటంలేదు. ఎంత మందో తల్లిదండ్రులు తమ పిల్లలు విదేశాలకు ఉద్యోగరీత్యా వెళ్లడంతో ఇండియాలోనే శక్తిసామర్ధ్యాలు తగ్గి బతుకు వెళ్లదీస్తున్నారు. ఇది అంత కొత్తనిపించలేదు శ్యామారావుకి.

కొడుకు నీడన జీవితం వెళ్లదీయాలని ఆశించటం వాస్తవమే. 'తానొకటి తలిచిన దైవమొకటి తలచును' అనుకున్నాడు. "ప్రసాద్ నన్ను సలహా అడిగావు. ఇంతమంచి అవకాశం వదులుకోవద్దు. వయసులో ఉన్నప్పుడే పొలుగు డబ్బులు గడించుకోవాలి. నీవు విదేశాలకు వెళ్లి అభివృద్ధిలోకి రావటం మాకు గర్వకారణం కాదా! మనస్ఫూర్తిగా చెప్తున్నాను మీరు లండన్ తప్పక వెళ్లండి. మా ఆశీస్సులు ఎప్పుడూ మీకు వుంటాయి అని హామీ ఇస్తున్నాను" అని చెప్పారు.

ప్రసాద్ తండ్రిని గట్టిగా కౌగలించుకున్నాడు చిన్న పిల్లాడిలా. "మీరు తప్పక అంగీకరిస్తారని తెల్సు నాన్నగారూ! మిమ్మల్ని వీలైనంత త్వరలో పిల్చుకెళ్లడానికి ప్రయత్నిస్తాను. బ్రోకరుతో మాట్లాడాను. మీకు ఫ్లాట్ ఇప్పించే విషయమై. మంచి ఫ్లాట్ దొరకగానే షిఫ్ట్ అయిపోండి. అంత వరకూ మా కంపెనీ గెస్ట హౌస్ లో ఉండేలా ఏర్పాటు చేస్తాను. అన్ని వసతులూ సమకూర్చి వెళ్తాను. వచ్చే వారం లండన్ వెళ్లాల్సి ఉంటుంది" అన్నాడు ప్రసాద్.

అనుకున్న ప్రకారం ప్రసాద్ కుటుంబంతో సహా లండన్ వెళ్లిపోయాడు. నిస్సహాయంగా జీవితం గడపటం చాలా కష్టమనిపించింది శ్యామారావు, సుబ్బలక్ష్మికి.

అలవాటు ప్రకారం ఆ రోజు న్యూస్ పేపర్ తిరగేస్తూంటే 'ఆశ్రయ్' అనే సంస్థ గురించి ప్రచురించిన ఒక యాడ్‌ను చదివారు. ఈ సంస్థ నిస్సహాయులైన వృద్ధులకు ప్రత్యేకించి అన్ని వసతులతో సంస్థ నడుపుతూ ఉన్నారని, తక్కిన వివరాలు ముఖాముఖీ మాట్లాడుకొనేందుకు కృష్ణ ఓబెరాయ్ స్టార్ హోటల్‌లో ఆ రోజు సమావేశం ఏర్పాటు చేశారని ఆహ్వానించారు. పేపరు ద్వారా ఆశ్రయ్ గురించి చదివిన శ్యామారావు, సుబ్బలక్ష్మిలకు ఒక ఆశాకిరణం, ఒక గమ్యం, ఆశ్రయం లభిస్తుందనే మనోబలం కలిగింది. తమ జీవితమెలా మొదలయ్యింది. మనం ఎక్కడ్నుంచి వచ్చాము. చివరకు ఎక్కడికి వెళ్లాలని అనుకొంటున్నాము. భగవంతుని చేతిలో కీలు బొమ్మలము. ఆయన ఆడించే జగన్నాటకంలో మనం కేవలం పాత్రధారులం మాత్రమే.

మనం ఎన్నో అనుకుంటాము. ఏదో అవ్వాలని ఆశిస్తాము. ప్రాప్తం అనేది పూర్వజన్మ సుకృతమంటారు. మనకింతే ప్రాప్తం అనుకొందాము. ఒకందుకు అన్ని మన మంచికే జరుగుతాయి. అనే ధృఢ నిశ్చయంతో ఓబెరాయ్ హోటల్‌లో జరిగే 'ఆశ్రయ్' సమావేశంలో పాల్గొనడానికి అడుగుముందుకు వేశారు శ్యామారావు, సుబ్బలక్ష్మిలు. ●

